వారంలో రెండు రోజులు జగనన్నకు చెబుదాం...

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్రప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండలస్థాయిలో వారానికి రెండురోజులు బుధ,శుక్రవారాల్లో నిర్వహిం చేందుకు సిద్ధమవుతోంది. మండల స్థాయిలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల, గ్రామస్థాయి అధికారులు తప్పనిసరిగా పాల్గొన్నాల్సి ఉంటుంది. శుక్రవారం ఐరాల మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈమేరకు జిల్లాలో నిర్వహించే జగనన్నకు చెబుదాం మండలాల్లో కార్యక్రమాల షెడ్యూల్‌ను విడదల చేశారు. మండలంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజాసమస్యలు అక్కడికక్కడే పరిష్కరించనున్నారు.

18 నుంచి వరసిద్ధుని బ్రహ్మోత్సవాలు

భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు : ఇన్‌ఛార్జి కలెక్టర్

కాణిపాకం బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై సమీక్షిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 18 నుండి అక్టోబర్ 8వ తేదీ వరకు జరుగు స్వయంభు శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించి జిల్లా ఇన్చార్జి కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు ఎంఎస్.బాబు, కాణిపాకం దేవస్థానం చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులతో కలిసి రెవెన్యూ, పోలీసు, ట్రాన్స్కో, ఫైర్, హెల్త్, ఇతర సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశాన్ని కాణిపాక పరిపాలన భవనంలోని సమావేశపు మందిరంలో నిర్వహించారు. ఇన్చార్జికలెక్టర్ మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రమైన స్వయంభు శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 18 నుండి అక్టోబర్ 8వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దష్టిలో పెట్టుకొని బ్రహ్మోత్సవాలు అత్యంత పకడ్బందీగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధితశాఖల అధికారులు అందరికీ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా జిల్లాకలెక్టర్ వారు చొరవ తీసుకొని బ్రహ్మోత్సవాలకు కావలసిన సౌకర్యాల ఏర్పాట్లపై ప్రత్యేకదష్టి పెట్టారని వివిధ శాఖలకు సంబంధించి కేటాయించిన పనులు సమర్థవంతంగా నిర్వహించేలా తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే పారిశుద్ధ్యం, తాగునీరు, పోలీస్ బందోబస్తు, విద్యుత్ సరఫరా, తదితర అంశాలపై కమాండ్ కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి దీనికి అనుబంధంగా అన్ని శాఖల అధికారులు మూడు షిఫ్టులలో విధులు నిర్వర్తించేలా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించామన్నారు. భక్తుల సదుపాయాలపరంగా ఎటువంటి అసౌకర్యం జరిగినా కమాండ్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందేలా సంబంధిత శాఖలకు సమాచారం వెళ్లి చర్యలు చేపట్టేలా ఏర్పాటు చేయాలన్నారు. పాలక మండలి, స్థానిక శాసనసభ్యులతో సమన్వయం చేసుకుని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతుందన్నారు. రైల్వేస్టేషన్‌ల నుండి ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి తిరుపతి, బెంగళూరు వేలూరు నుండి రైల్వేస్టేషన్స్ నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించామన్నారు. పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్.బాబు మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన కాణిపాక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు అందరి అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి భక్తునికి స్వామివారి దర్శన భాగ్యం సంతప్తిగా జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. చైర్మన్ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు మాట్లాడుతూ ఆలయం తరపున బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వానపత్రికలను వివిఐపిలకు, వీఐపీలకు అందరికీ అందజేయడం జరిగిందని, చంటిపిల్లల తల్లులకు వద్ధులకు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ సుధాకర్, జెడ్పి సీఈఓ ప్రభాకర్ రెడ్డి, ఆర్టీసీ ఆర్‌ఎం జితేంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ ప్రభావతి, జిల్లా ఫైర్‌ఆఫీసర్ పెద్దిరెడ్డి, డిపిఓ లక్ష్మి చిత్తూరు ఆర్డీవో రేణుక, ఏఈఓ కష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హరిమాధవరెడ్డి, తహసీల్దార్ సుశీల, ఎంపీడీఓ నాగరాజు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

- ఒకే కుటుంబంలో నలుగురు మృతి
- కూలిపనులు చేస్తూ ఓ వ్యక్తి..
- మిట్టపాలెంలో విషాదఛాయలు

ఉమేష్, నితిన్‌ల మృతదేహాలు

భూపాలన్, కన్నన్‌ల మృతదేహాలు

ప్రజాశక్తి- నగరి: మండలం ధర్మాపురం వద్ద వేగంగా దూసుకొచ్చిన లారీ అదుపుతప్పి వ్యాను, కారు, బైకుతో పాటు జాతీయ రహదారిపై మార్కింగ్ వేస్తున్న నలుగురిని ఢీకొట్టింది. ఈప్రమాదంలో ఐదుగురు ఇద్దరు అక్కడిక్కడే దుర్మరణం చెందారు. మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. వారిలో నలుగురికి తీవ్రంగా గాయపడగా.. నలుగురు స్వల్పంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని గాయపడ్డ వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతి రుయాకు తరలించారు. అలాగే మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సీఐ సురేష్ తెలిపిన వివరాల మేరకు.. తిరుపతి నుంచి చెన్నై వెళ్తున్న సిమెంట్ లోడ్ లారీ రోడ్డుపై పెయింటింగ్ పనులు చేస్తూ ఆగి ఉన్న టాటా ఎస్ వాహనాన్ని ఢీకొట్టింది. ఆపై తిరుపతి వైపు వెళ్తూ ఎదురుగా వస్తున్న టూవీలర్‌ను, కారును వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో టూ వీలర్‌లో ప్రయాణిస్తున్న నలుగురిలో తండ్రి, ఇద్దరు కొడుకులు అక్కడికక్కడే మృతి చెందగా...భార్య లీలావతికి తీవ్రగాయాలయ్యాయి. మృతులు నగిరి మండలం మిట్టపాలెం చెందిన భూపాలన్ (29), ఉమేష్ (3), నితిన్ (4), తమిళనాడు వేలూరుకు చెందిన కన్నన్ (50). తిరునావుక్కరసు (32), విళుపురంకు చెందిన మణికంఠన్ (23), హరికష్ణ (21), అలందూర్‌పేటకు చెందిన దినేష్ (18), మిట్టపాళెంకు చెందిన నీలావతి (26)లను తిరుపతి రూయాకు తరలించారు. రుయాలో చికిత్స పొందుతూ లీలావతి మృతిచెందగా, తిరునావుక్కరసు పరిస్థితి విషమంగా ఉంది.

మండంలోని మిట్టపాలెంకు చెందిన భూపాలన్ మేస్త్రి పని చేస్తున్నారు. వీరి కుటుంబం వారం క్రితమే కొత్త ఇంటిలోకి గృహప్రవేశం చేశారు. పిల్లల పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. భూపాలన్ భార్య లీలావతి అమ్మగారింటికి వెళ్లాలని కోరడంతో పిల్లలు ఇద్దరిని, భార్యను తీసుకొని పుత్తూరు మండలంలోని రామకష్ణాపురం గ్రామానికి బయలు దేరారు. మార్గమధ్యంలో మృత్యువు లారీ రూపంలో వారిని కాటేసింది. భూపాలన్‌కు తల్లి, అవ్వ, తమ్ముడు ఉన్నారు. మిట్టపాళెంలో కుమార్తె నీలావతి ఇంటి వద్దే ఉన్న ఆమె తండ్రి మునస్వామి వీరి వెంటే మరో ద్విచక్రవాహనంలో తన స్వగ్రామంకు బయలు దేరాడు. అతను వెనుకవైపు వస్తుడంగా ముందువైపు ఈ ప్రమాదం జరిగింది. తన కళ్లముందే కుమార్తె, అల్లుడు, మనవళ్లు రక్తసిక్తమై పడివుండటం చూసి చలించిపోయాడు. తన వివరాలు చెప్పి ఎవరినైనా పిలుద్దామన్నా పుట్టుకతో మూగవాడు కావడంతో ఎవరికీ సమాచారం అందించలేక అయినవాళ్లను చూస్తూ ఆర్తనాధాలు పెట్టాడు. అతను అరవడం చూసిన వారు అతను బాధలో అరుస్తున్నాడని తలచారే తప్ప అది అతని మూగరోధనని ఎవరికీ తెలియలేదు. ఒకే కుటుంబంలోని నలుగురు మృతి చెందడంతో మిట్టపాళెంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

తమిళనాడు రాష్ట్రం వేలూరుకు చెందిన తండ్రీ కొడుకులు కన్నన్ (50), తిరునావుక్కరసు (32) బ్రతుకు బండిని నడపడానికి జాతీయరహదారి పనులకు వెళు తున్నారు. పేదకుటుంబం కావడంతో వీరిద్దరి సంపాదనపైనే కుటుంబం ఆధారపడి ఉంది. సుదూర ప్రాంతం నుంచి రోడ్డుపై మార్కింగ్ వేసే పనులను ఉపాధిగా ఎంచుకున్నారు. రోడు పనులు చేస్తుండగా ప్రమాదంలో తండ్రి కన్నన్ మీతిచెందగా, తిరునావుక్కరసు పరిస్థితి విషమంగా ఉంది.

మృతులు భూపాలన్, లీలావతి, ఉమేష్, నితిన్‌ల ఫైల్ ఫొటోలు

ప్రమాదానికి కారణమైన లారీ

సూపర్ స్పెషాలిటీ సేవలపై పేదల ఆశలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అపోలో అండర్‌లో నడుస్తున్న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ సేవలు అందించేలా అభివృద్ధి చేయాలని మన చిత్తూరు అభివృద్ధి వేదిక, నగర ప్రముఖులు, వామపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న సేవలు పరిమితం కావడంతో రెఫర్ల పేరుతో చెన్నై, వేలూరు, తిరుపతి ప్రాంతాలకు రోగులను పంపుతున్నారు. అలా కాకుండా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్‌స్పెషాలిటీ సేవలు పెంచడం ద్వారా చిత్తూరులోనే మెరుగైన వైద్యసేవలు పొందే అవకాశం ఉంటుంది.

రాష్ట్రంలోనే తొలిసారిగా నాటి ప్రభుత్వ అధినేత చంద్రబాబు నాయుడు జిల్లా కేంద్రం చిత్తూరులోని 300 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో యాజమాన్యానికి తొలుత 5 ఏళ్ల లీజుకు ఇస్తూ ఇచ్చిన ఉత్తర్వులు సవరించి 33 ఏళ్ళకు ఇస్తూ 2016 ఏప్రిల్ 26న వైద్యఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. చిత్తూరు ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పన, ఆధునికీకరణ, స్పెషలిస్ట్ డాక్టర్లు, అవసరమైన సిబ్బంది నియమాకాలను అపోలో యాజమాన్యం చేపడుతుందని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. మెగా హెల్త్‌సిటీ ఏర్పాటుకు అపోలో కసరత్తు చేస్తోందని అపోలో యాజమాన్యం చెబుతోంది. 850 పడకల సామర్థ్యంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలకు కావాల్సిన ఆధునిక సౌకర్యం ఉంటుందని రాష్ట్రప్రభుత్వానికి అపోలో యాజమాన్యం హామీ ఇచ్చి ఒప్పందం చేసుకొంది. విపరీతంగా లాభాలు ఆర్జిస్తున్న యాజమాన్యం చిత్తూరు ఆసుపత్రిని సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిగా నేటివరకు అభివద్ధి చేయలేదు.

క్లినికల్ అటాచ్‌మెంట్ కింద 2016లో తెలుగుదేశం ప్రభుత్వం అపోలో గ్రూప్‌తో ఒప్పందం చేసుకుంది. 150 మెడికల్ సీట్లను పొందేందుకు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని బోధన అవసరాలకు ఉపయోగించుకుంటూ బోధనతోబాటు రోగులకు కూడా వైద్యం చేస్తూ హాజరయ్యే బోధనా సిబ్బంది నియమిస్తామని ఒప్పందంలో ఉంది. ఒప్పందం ప్రకారం అన్నిరకాల ఆధునిక పరికరాలు, అత్యవసర కేసులకు ప్రత్యేక స్పెషలిస్ట్ డాక్టర్లు, సిబ్బందిని అపోలో యాజమాన్యం సమకూర్చాలి.

కార్పొరేట్ ఆసుపత్రి అపోలోకు అటాచ్ చేయడంపై రోగులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నుండీ అభ్యతరాలు వ్యక్తం అవుతున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఆరోగ్య సంరక్షణను తీసుకుని రావాలనే లక్ష్యంతో అపోలో గ్రూప్ ఏర్పడింది. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలు ప్రకారం ఆధునిక సౌకర్యాలతో ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేయాలి. వేలాది మందికి నాణ్యమైన వైద్యాన్ని అందించాలి. చిన్నచిన్న జబ్బులకు బయటి ఆసుపత్రులకు రెఫర్ చేయడం, రోగులకు అవసరమైన మందులను బయటషాపుల్లో కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆసుపత్రిలో అధికారుల నిర్లక్ష్యం, అపోలో వైద్యుల అలసత్వం వెరసి రోగులు పడ్తున్న అవస్థలు ఇంతా అంతా కాదు. కలెక్టర్ పలుమార్లు జోక్యం చేసుకున్నప్పటికి మార్పు రాలేదు. ఇప్పటికైనా అపోలో యాజమాన్యం చిత్తూరు ఆసుపత్రిని వెంటనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా అభివద్ధి చేసి చిత్తూరు ప్రజల కోర్కెను తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని మన చిత్తూరు అభివృద్ధి వేదిక నేతలు కోరుతున్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

-పి.చైతన్య, కన్వీనర్, మన చిత్తూరు అభివృద్ధి వేదిక



రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందిస్తామని పదేపదే చెబుతోంది. ఈ దిశగా మాత్రం చర్యలు శూన్యమనే చెప్పాలి. చిత్తూరు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని గత ప్రభుత్వం అపోలో యాజమాన్యంకు లీజుకు ఇచ్చిన తరువాత ప్రస్తుతం ప్రభుత్వం ఈ ఆసుపత్రిలో అందుతున్న సేవలను విస్తృతం చేయాల్సిన అవసరం ఉంది. చిన్న పాటి వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సి వస్తోంది ఇది చాలా దౌర్భాగ్యం. ప్రభుత్వంతో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారమైనా సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాల్సిన బాధ్యత అపోలో సంస్థపై ఉంది.

'జగనన్న ఆరోగ్య సురక్ష'కు ఏర్పాట్లు

15 నుంచి వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి సర్వే..

నిబంధనల మేరకు క్యాంప్‌లో ఏర్పాట్లు చేయాలి: ఇంఛార్జి కలెక్టర్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఇన్చార్జి కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందని, అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఇంఛార్జికలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌ను కలెక్టరేట్ నుంచి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ప్రజల ఆరోగ్యం గురించి ప్రభుత్వం ఇటువంటి నిర్ణయం తీసుకోవడం ద్వారా సమన్వయంతో నిర్వహించేలా ప్రణాళికసిద్ధం చేసుకోవాలని అన్నారు. మండలాలలో ఎంపిడిఒ, మెడికల్ అధికారి, వైద్యసిబ్బంది, రెవెన్యూ అధికారి ఒకరు కలిపి ఓ బందంగా, తహశీల్దారు, ఈఒపిఆర్‌డి రెవెన్యూ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది మరో బందంగా ఏర్పాటు కావాలన్నారు. తప్పనిసరిగా ప్రతి బందంలోనూ ఇద్దరు డాక్టర్లు, ఇద్దరు ప్రత్యేక డాక్టర్లు వుండేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా మున్సిపల్ ప్రాంతాల్లో కమిషనర్, డిటిలు బందాలుగా ఏర్పడి 12వ తేదీ లోపు క్యాంపుల జాబితాలు తయారు చేసుకోవాలన్నారు. మొదట వాలంటీర్లు 15న ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించి వైద్యసేవలు అవసరమైన వారిని, వాలంటీర్ సంబంధిత వ్యక్తికి ఆప్‌డౌన్‌లోడ్ చేయించి వారి జాబితాలను ఏఎన్‌ఎం, ఆశాలకు ఇవ్వాలన్నారు. 30వ తేదీ నుంచి జరిగే క్యాంప్‌లో బాధితులకు కావాల్సిన మేరకు పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులు అందచేయాలని, అలా కాకుండా వైద్యసహాయం అవసరం అయితే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించేలా చూడాలని అన్నారు. క్యాంప్‌ల వివరాలు వారికి అందించిన వైద్యసేవలు గురించి రికార్డు నిర్వహించాలన్నారు. జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ప్రభావతి, డిఆర్‌డిఏ పిడి తులసి, జిల్లా వ్యవసాయాధికారి మురళికష్ణ, డిడి మైన్స్ ప్రసాద్, సమగ్రశిక్ష ఎపిసి వెంకట్రమణారెడ్డి, డీఈవో విజయేంద్ర రావు, డిపిఓ లక్ష్మి, డ్వామా పీడీ గంగా భవాని, మైనారిటీ సంక్షేమ అధికారి చిన్నారెడ్డి, బిసి సంక్షేమ అధికారి రబ్బానీ బాష, ఐసిడిఎస్ పిడి నాగశైలజ తదితరులు పాల్గొన్నారు.

క్యాంపుల కోసం పక్కాగా ఏర్పాట్లు : కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించనున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల' కోసం ఏర్పాట్లు పక్కాగా ఉండాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. ఈనెల 30వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు ప్రారంభం కానున్న నేపథ్యంలో శుక్రవారం కమిషనర్ క్యాంపుల నిర్వహణకు అనువైనస్థలాలను పరిశీలించారు. అర్బన్ ఆరోగ్య కేంద్రాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించాలని, సరిపడా స్థలం లేని అర్బన్ ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి దగ్గర్లో ఉన్న పాఠశాలు, వార్డు సచివాలయాల్లో క్యాంపులు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా మాపాక్షి నగరపాలక పాఠశాలను పరిశీలించారు. క్యాంప్ నిర్వహణ కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. వివిధ వైద్యవిభాగాలకు సంబంధించి ప్రత్యేక ఛాంబర్ల ఏర్పాటు, ప్రజలకు కూర్చోవడానికి అవసరమైన స్థలం, మందులు పంపిణీ, ఇతర అవసరాల కోసం తగిన ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఆదేశించారు. అనంతరం కమిషనర్ ప్రశాంత్‌నగర్ వార్డు సచివాలయాన్ని పరిశీలించారు. చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులు, వార్డు కార్యదర్శులకు మార్గనిర్దేశం చేశారు. 15వ తేదీ నుండి ఇంటింటి సర్వేను పక్కాగా చేపట్టాలని ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, సీఎంఎం గోపి, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

దోమలపై 'యుద్ధం'

నగరంలోని 54 వేల గృహాలకు సైఫ్రొతిన్ పిచికారి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్



ఇంటింటా ప్రచారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరణి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలో దోమల నియంత్రణ, సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట వేయాలని ప్రధాన లక్ష్యంతో ప్రతిఇంటికి సైఫ్రొతిన్ దోమల నియంత్రణ మందును పిచికారి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. నగరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం 39వ వార్డులో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ ఎస్.అముద, నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా అరికట్టడానికి వీలుగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 9 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలను పెద్దఎత్తున చేపడుతున్నట్లు వివరించారు. పరిశుభ్రత, వ్యాధుల నియంత్రణ మెరుగైన వైద్యసేవలకు రాష్ట్రప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమాలు నగరంలోని అన్ని వార్డుల్లో ఒకేసారి పెద్దఎత్తున నిర్వహిస్తుండడం వల్ల ఈ సీజన్లో వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. మేయర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. నగర ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని పిలుపునిచ్చారు. నగర కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రాణాంతక వ్యాధులను పూర్తిస్థాయిలో నియంత్రించడం కోసం ప్రత్యేక కార్యాచరణలతో 9రోజులపాటు క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వివరించారు. మొదటగా మూడు రోజుల పాటు నగరంలోని ప్రతి ఇంటికి సైఫ్రొతిన్ దోమల నివారణ మందును పెద్ద ఎత్తున పిచికారి చేయిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం 400 మంది పారిశుధ్య కార్మికులు, మరో 41 మంది సూపర్వైజర్ అధికారులు, వార్డు కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. నగరంలో ఇప్పటికే గుర్తించిన 72 హాట్స్పాట్ కేంద్రాల్లో ఆయిల్ బాల్స్ వేయడం, మురికినీటి కాలువలు పూడిక తీయడం, పగటిపూట ఫాగింగ్, కాలువల్లో స్ప్రేయింగ్ చేయడం వంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా 39వ వార్డు పరిధిలో పలు గహాలకు ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్ సైఫ్రొతిన్ మందును పిచికారి చేశారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్వో డా లోకేష్, సీఎంఎం గోపి, డీఈలు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, ఏఈలు, వార్డు కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లలో ఎస్పీ తనిఖీలు

కలూరు పోలీస్ స్టేషన్‌ను తకిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కలూరు పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సర్కిల్ పరిధిలో తీసుకున్న చర్యలను సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ దగ్గర రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని, డ్రంకన్ డ్రైవ్, రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, తదితర కేసుల రికార్డ్సును పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా పోలీస్‌స్టేషన్ అధికారులను ఆదేశించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్‌కేసులను సమీక్షించారు. స్టేషన్‌లోని క్రైమ్ రికార్డ్సును, కేసు డైరీ, రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదైన, కేసుల్లో వత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తిచేసి, నిర్దేశిత కాలవ్యవధిలో కోర్టులో ఛార్జిషీట్ ఫైల్‌చేసి, సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చేయాలని సూచించారు. అదే విధంగా రౌడీషీటర్ల కదలికలు, కార్యకలాపాలపై ప్రత్యేకనిఘా ఉంచాలని, నేరాల అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని, భూ వివాదాలు, పాత గొడవలు మొదలైన వాటిని లిస్ట్ అవుట్ చేసి ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ,వార్డు సచివాలయాల పోలీసులు ఇంటింటికీ వెళ్లి మహిళలపై జరుగుతున్న నేరాలు, మ్యాట్రిమోనియల్ ఇష్యూస్‌పై దష్టిపెట్టాలని, సైబర్ నేరాలు, లోన్‌యాప్‌ల మోసాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఫోక్సో నేరాలపై అవగాహన పెంచాలన్నారు. కార్యక్రమంలో డిఎస్‌పి శ్రీనివాస మూర్తి, ఎస్‌బిఐ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, కల్లూర్ సిఐ శ్రీనివాసులు, కల్లూర్ ఎస్ఐ రవిప్రకాష్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ. కోటి విరాళం

ప్రజాశక్తి - తిరుమల

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండి, సీఈఓ ఎం.వెంకటరావు, హైదరాబాద్ జోనల్ హెడ్ ధారాసింగ్ నాయక్‌తో కలిసి టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు శుక్రవారం ఒక కోటి రూపాయలు విరాళంగా అందించారు. ఈ మేరకు విరాళం డీడీని తిరుమలలోని క్యాంపు కార్యాలయంలో టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డికి అందజేశారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ఓవర్ హెడ్ ట్యాంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వెంకటే గౌడ బైరెడ్డిపల్లి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, మహ్మదీయ వీధి, హరిజనవాడ వీధి, బజార్‌వీధిలో పర్యటించారు. శుక్రవారం 543 ఇళ్ల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని వార్డు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ప్రజల తాగునీటి సమస్యల పరిష్కారానికి జల జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.38.17లక్షలతో నిర్మించిన లక్ష లీటర్ల ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయిర్ నుంచి పైపులైన్లు, కుళాయిలను ఎమ్మెల్యే ఎంపి రెడ్డప్ప, జెడ్‌పి చైర్మన్ శ్రీనివాసులుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామస్తులు శాలువ కప్పి గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి కేశవులు, ఎంపిపి రెడ్డప్ప, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, దయానంద గౌడు, సర్పంచ్ వెంకటేష్, ఎంపిటిసి ప్రభావతి, పంచాయతీ కార్యదర్శి సదాశివయ్య, ఎంపిడిఓ రాజేంద్ర బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ రికార్డు సాధించిన

'నారాయణ' విద్యార్థి కామేష్

ప్రజాశక్తి- నగరి: నగరిలోని నారాయణ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆర్‌డి.కామేష్ గణితంలో యూనివర్స్ అచివర్స్ బుక్‌ఆఫ్ రికార్డ్స్ గణితంలో ప్రపంచ రికార్డు సాధించాడని ఎజిఎం కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ పాఠశాల విద్యార్థులను అన్ని కోణాల్లో ప్రోత్సహిస్తోందని అన్నారు. ప్రపంచ రికార్డు సాధించిన విద్యార్థి కామేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ ఆనంద్ కుమార్, ప్రిన్సిపల్ కార్తీక్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

ప్రజాశక్తి- యాదమరి: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉండవచ్చు అని, వ్యాధులు దరిచేరవని పాఠశాల హెచ్‌ఎం లలిత తెలిపారు. శుక్రవారం కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్‌లో ఉపాధ్యాయులు వాణి, మదన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యం పాఠశాలలో హ్యాండ్ వాషింగ్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భోజనం ముందు, తరువాత ఎలా చేతులు శుభ్రం చేసుకోవాలో చేసి చూపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కనకాచారి, నరసింహారెడ్డి, సబిత, మధుసూదన్, విజయ కుమార్, రాజేశ్వరి, లీలావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు మొక్కలు పెంచాలి..

ప్రజాశక్తి- యాదమరి: విద్యార్థులు చెట్లపెంపకంలో భాగస్వామ్యం కావాలని కళాశాల ప్రిన్సిపల్ లలిత కోరారు. శుక్రవారం పచ్చదనం చెట్లు నాటే కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి వివిధ రకాల మొక్కలను పాఠశాల అవరణం, బయట విరివిగా నాటినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి, ఉపాధ్యాయులు తమ పుట్టినరోజు సందర్భంగా తప్పకుండా ఓ మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, కనకాచారి, మదన్ మోహన్‌రెడ్డి, మధుసూధన్, విజయకుమార్, నరసింహా రెడ్డి, వాణి, తదితరులు పాల్గొన్నారు.

జ్వరాలపై అవగాహన కల్పించండి

సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి- యాదమరి: ప్రాణాంతక జ్వరాలు భారి నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవాలని సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని సిఆర్.కండ్రిగ గ్రామంలో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా సిహెచ్‌ఓ మాట్లాడుతూ దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవడం వలన ప్రాణాంతకమైన డెంగీ, మలేరియా, చికెన్ గున్యా, మెదడువ్యాపు లాంటి జ్వరాల భారిన పడకుండా ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు. వర్షాకాలం దష్ట్యా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు నివాస గహాల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పి విష్ణుప్రియ, మహిళా ఆరోగ్య కార్యకర్త విమల, ఆశా కార్యకర్త మునిలక్ష్మి పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎంపికి వినతి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలో పర్యటిస్తున్న ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్యే వెంకటే గౌడ, జెడ్‌పి చైర్మన గోవిందప్ప శ్రీనివాసులకు వీవోఏలు తమ సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తితో కలిసి మండలంలో 21 పంచాయతీల పరిధిలోని వీవోఏలు తమకు ఇంటి స్థలాలు ఇప్పించాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఎంపి స్పందించి మాట్లాడుతూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వీలైన త్వరగా పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.



బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలి

జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి : జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎల్‌డిఎం హరీష్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు విరివివిగా రుణసౌకర్యం కల్పించి జిల్లా సర్వతో ముఖాభివద్ధికి బ్యాంకర్లు కషి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్లోని సమావేశపు మందిరంలో బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు జిల్లాలోని సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో అర్హులకు రుణాలను అందించాలని తెలిపారు. వ్యవసాయ, అనుబంధ శాఖలు, గహనిర్మాణ శాఖలకు అందించే రుణాలకు సంబంధించి లక్ష్యాలను అధిగమించేలా కషి చేయాలన్నారు. వ్యవసాయరుణాలు పొందే ప్రతిఒక్కరు వైఎస్సార్ ఫ్రీక్రాఫ్ ఇన్సూరెన్స్‌లో భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లాలోని కౌలు రైతులకు రుణాలు ఇచ్చేలా చూడాలన్నారు. రైతు భరోసా కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించి బ్యాంకు కార్యకలాపాలు క్షేత్రస్థాయిలో తెలిసేలా చూడాలన్నారు. చిత్తూరు జిల్లాలో ప్రధానంగా పాడిపరిశ్రమ మీద ఆధారపడి ఉందని, పాడి రైతులకు రుణాలు విరివిగా ఇచ్చి పాడి పరిశ్రమ అభివద్ధికి దోహదపడాలన్నారు. డిఆర్‌డిఏ, మెప్మా ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంక్ లింకేజీ రుణాలను నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మెప్మా ద్వారా పిఎం స్వనిధి కింద 5703 దరఖాస్తులను బ్యాంకులకు పంపడం జరిగిందని, వీటిపై దష్టి సారించాలని తెలిపారు. 7వ విడత జగనన్న తోడులో భాగంగా డిఆర్‌డిఏ, మెప్మా ద్వారా గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాల నుండి 19,036 దరఖాస్తులు బ్యాంకులకు పంపడం జరిగిందని, త్వరితగతిన లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయాలని కోరారు. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో టిడ్కో గహాలకు సంబంధించి నిర్దేశించుకున్న లక్ష్యాలను అందుకోగలిగామని తెలిపారు. జగనన్న బడుగు వికాసం కార్యక్రమం కింద ఎస్సీ,ఎస్టీలలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను మరింతగా ప్రోత్సహించాలన్నారు. పారిశ్రామిక ప్రగతిలో భాగంగా పిఎంఈజిపి కింద రూ.7.60కోట్లు మార్జిన్ మనీతో 166 ప్రాజెక్టులకు సంబంధించి దరఖాస్తులు బ్యాంకులకు పంపగా రూ.2.43 కోట్ల విలువతో 56ప్రాజెక్టులు మంజూరు కావడం జరిగిందని, ఇందులో 49 ప్రాజెక్టులకు సంబంధించి రూ.2.14కోట్లు మార్జిన్ మనీ క్లెయిమ్ చేయడం జరిగిందని తెలిపారు. 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా ఉండాలని రిజర్వ్ బ్యాంకు ప్రతిపాదనను అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎల్‌డిఎం హరీష్, నాబార్డ్ ప్రతినిధులు ప్రవీణ్, సునీల్, జిల్లా వ్యవసాయాధికారి మురళీకష్ణ, సిరికల్చర్ అధికారిని శోభారాణి, డిఆర్‌డిఏ, మెప్మా పీడీలు తులసి, రాధమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాజ్యలక్ష్మి, ఈడీ బీసీ కార్పొరేషన్ రబ్బానీ బాష, జిఎం డిఐసి రాధాకష్ణలతో పాటు వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువు లోపు సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా అర్జీల పరిష్కారానికి మండల స్థాయిలోనే పరిష్కారం చూపేందుకు చేపట్టిన మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంకు జిల్లాలో శుక్రవారం పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం నుండి శ్రీకారం చుట్టారు. జిల్లా ఇంఛార్జికలెక్టర్ పి.శ్రీనివాసులు, పూతలపట్టు శాసన సభ్యులు ఎంఎస్.బాబుతో కలసి వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన అర్జీదారుల సమస్యలను సావధానంగా విని సంబంధింత అధికారులతో సమస్య పరిష్కరించక పోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకుంటూ పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలను సూచించారు. ఈసందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమాన్ని మరింత మెరుగు పరిచి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా అందిన అర్జీలను పూర్తినాణ్యతతో పరిష్కరించాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లాస్థాయిలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతివారంలో బుధ, శుక్రవారాలలో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమ నిర్వహణ ద్వారా సమస్యలను మండలస్థాయిలోనే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. నేడు పూతలపట్టు నియోజక వర్గం ఐరాల మండల కేంద్రంలో మండలస్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంను ప్రారంభించడం జరిగిందని అన్నారు. అర్జీదారుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో నిర్ణీతగడువు లోపల పరిష్కరించాలన్నారు. 100శాతం ప్రభుత్వ నియమనిబంధనలను పాటిస్తూ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. సమస్య పరిష్కరించలేని పక్షంలో అందుకు గల కారణాలను కూడా అర్జీదారునికి సవివరంగా వివరించాలని తెలిపారు. ఈమాసంతపు లోపు ఏడు మండలాలలో మండలస్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమ నిర్వహణ జరగనున్నట్లు ఇన్చార్జి కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ ఆలోచనతో రెవెన్యూ సమస్యలను నియోజకవర్గస్థాయిలో పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని అనుకుని దాన్ని కార్యరూపం దాల్చి కుప్పం, పూతలపట్టు నియోజకవర్గస్థాయితో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, డిఆర్‌డిఏ, డ్వామా, మెప్మా పీడీలు తులసి, గంగా భవాని, రాధమ్మ, వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు మురళీ కష్ణ, మధుసూదన్ రెడ్డి, ఆర్అండ్ బి ఎస్ఈ ఉమామహేశ్వర రెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ప్రభావతి, సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్యలక్ష్మి, డిపిఓ లక్ష్మి, డిటిసి నిరంజన్ రెడ్డి, డీఈఓ విజయేంద్ర రావ్, డిఎల్‌డిఓ రవికుమార్, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, చిత్తూరు ఆర్డిఓ రేణుకా, తహశీల్దార్ సుశీల, ఎంపిడిఓ నాగరాజు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రూ.కోటీ 68 లక్షలతో దళితవాడ అభివృద్ధి

ప్రజాశక్తి -కార్వేటినగరం: గతంలో ఎన్నడూ లేనివిధంగా మేజర్ పంచాయతీ కార్వేటినగరం పెద్ద దళితవాడను డిప్యూటీ సీఎం నారాయణస్వామి చొరవతో రూ.కోటి 78 లక్షలతో అభివద్ధి పనులు చేసినట్లు ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శుక్రవారం కార్వేటినగరం పెద్ద దళితవాడలో సర్పంచ్ ధనంజయవర్మ, ఉపసర్పంచ్ శాంతి ఆధ్వర్యంలో రూ.6లక్షలతో ఏర్పాటు చేసిన అదనపు 100 కేవీ ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మట్లాడుతూ రాష్ట ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి నేతత్వంలో అభివద్ధి పనులు నిరాటంకంగా కొనసాగుతున్నాయని గుర్తుచేశారు. పెద్దదళితవాడలో విద్యుత్ సమస్యను అధిగమించడానికి గ్రామస్తులు చెప్పిన వెంటనే అదనంగా వంద కేవీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామానికి రూ.31 లక్షలు తుడా నిధులతో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయడం జరిగిందని,ఎంపీపీ నిధులు రూ.20లక్షలతో కమ్యూనిటీ భవనంలో మౌళిక వసతులకు వెచ్చించడం జరిగిందన్నారు. రూ.70లక్షలతో దళితవాడలో పెద్దఎత్తున డ్రైనేజీ నిర్మాణం చేశామని, రూ.7లక్షలతో సీసీ రోడ్లు, మినరల్ వాటర్ ఏర్పాటుకు రూ. 9లక్షలు, రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణానికి రూ. 37 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామాల దినదిన అభివద్ధికి రాష్ట ముఖ్యమంత్రి జగనన్న, ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చొరవతోనే సాధ్యమయ్యిందన్నారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకరెడ్డి, సీనియర్ నాయకులు శేషాద్రి, విద్యుత్ ఏడీఈ నాగరాజు, ఏఈ రియాజ్, సబ్ ఇంజనీర్ దినేష్, ఎల్.ఐ దాము, గ్రామస్తులు, విద్యుత్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ, ఏడీఈ, విద్యుత్ అధికారులు

తండ్రి అడుగుజాడల్లో నడుస్తా...

డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మి

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: తండ్రి అడుగుజాడల్లో నడుస్తా అని గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో కార్యకర్తల నాయకుల పరిచయ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె, గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి మహిళా నాయకురాలు కపాలక్ష్మీ అన్నారు. శుక్రవారం ఎస్ఆర్ పురం మండలంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కపాలక్ష్మి పాల్గొన్నారు. ముద్దికుప్పం గ్రామంలో ఇంటింటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. జగనన్న ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదల అభివద్ధి కోసం నిరంతరం కషి చేసే ప్రభుత్వాన్ని ప్రజలకు తెలియజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన తండ్రికి ఎలా సపోర్ట్‌గా ఉన్నారో తమ ఫ్యామిలీ కూడా సపోర్ట్‌గా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. తండ్రి బాటలోనే తాను అండదండగా ఉంటానని కపాలక్ష్మి తెలిపారు. జడ్పిటిసి ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ గిరిబాబు, ఎన్ఆర్ఐ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మణి, సర్పంచ్ సంఘ అధ్యక్షులు దిలీప్‌రెడ్డి హరిప్రసాద్ రెడ్డి, నాయకులు జనార్ధన్, ఎంపిటీసీ శివయ్య, లోకయ్య, తదితరులు పాల్గొన్నారు.

మురకంబట్టులో మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అపోలో ఫిజియోథెరపీ కళాశాలలో ప్రపంచ ఫిజియోథెరఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఫిజియోథెరపీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత జీవన ప్రమాణాలలో కీళ్ల వాతలు ఎక్కువ అవుతున్నట్టు డబ్ల్యూహెచ్ఓ నివేదికలో తెలియజేయడమైందని దీనిని నియంత్రించుటకు ఫిజియోథెరపీ సేవలు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మందులు లేకుండా సులభంగా చికిత్స పొందవచ్చును తెలిపారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ హరి బాబు విచ్చేసి, ఫిజియోథెరపీతో తమకున్న అనుభావాలను, ఫిజియోథెరపీ ఔన్నత్యాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో 200 మంది ఫిజియోథెరపీ విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మురకంబట్టులో మెడికల్ క్యాంపు నిర్వహించారు. వారం రోజులపాటు సేవాదక్పధంతో చికిత్స అందించినట్లు అపోలో ఫిజియోథెరపీ కళాశాల బందం తెలిపారు

ఫిజియోథెరపీపై అవగాహన కల్పిస్తున్న అపోలో వైద్యులు

జార్జిరెడ్డి స్మారక బైక్ ర్యాలీ

ప్రజాశక్తి- రొంపిచెర్ల

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం వ్యవస్థాపకులు కామ్రేడ్ జార్జిరెడ్డి స్మారక బైక్ ర్యాలీ రొంపిచెర్ల క్రాస్ రోడ్డు నుంచి ప్రారంభించారు. జార్జిరెడ్డి మూవీ డైరెక్టర్ జీవన్‌రెడ్డి, జార్జిరెడ్డి కుటుంబ సభ్యులు చల్లా ప్రేమలత, చల్లా వీణారెడ్డి, చల్లా సుప్రియారెడ్డిల చేతుల మీదుగా జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి మూవీ డైరెక్టర్ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఈనెల 9,10 తేదీలలో తిరుపతిలో రాష్ట్ర వైద్యవిజ్ఞాన తరగతులు జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా నేడు కామ్రేడ్ జార్జిరెడ్డి స్వగ్రామం రొంపిచెర్ల మండలం, బొమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయతీ, చల్లావారిపల్లి నుంచి ఎస్వీ యూనివర్సిటీ వరకు బైక్ ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించడం జరుగుతుందని తెలిపారు. దీనికి తోడు మళ్ళీ జార్జిరెడ్డి రెండవ పార్టు మూవికి చల్లావారిపల్లి నుండి క్లాప్ కొట్టి ప్రారంభిస్తామన్నారు. అలాగే ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సినిమా తీయడం జరుగుతుందన్నారు. పీడీఎస్‌యూ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాద్, మాజీ రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రదీప్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరికష్ణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, కర్ణాటక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోజ్ పాల్గొన్నారు.

'చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి'

మోహన్ మురళి

ప్రజాశక్తి- వెదురుకుప్పం: చంద్రబాబు తోనే రాష్ట్ర అభివద్ధి సాధ్యమని టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి క్లస్టర్ ఇన్చార్జి పి.మోహన్ మురళి అన్నారు. శుక్రవారం మండలంలోని వెదురుకుప్పంలో బాబుతోనే మా భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి శ్రీరాములు రెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌వోల నియామకం

ప్రజాశక్తి- సోమల: సదుం మండలంలో రెండు గ్రామాలకు వీఆర్‌వోలను ఇన్‌ఛార్జిలుగా నియమించినట్లు తహశీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. సదుం వీఆర్‌వో సుగుణమ్మను ఎర్రాతివారిపల్లెకు, శ్రీనివాసులును ఎర్రాతివారిపల్లె నుండి పాలమందకు నియమించినట్టు ఆయన తెలిపారు.

డాక్టర్ కనకచారి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- యాదమరి: విద్యార్థుల నడుమ గణిత ఉపాధ్యాయులు రాష్ట్ర పిఆర్టియు ఉపాధ్యక్షులు డాక్టర్ కనకచారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం కాశిరాల ఉన్నత పాఠశాల విద్యార్థుల నడుమ ఆయన జన్మదిన వేడుకలు పిల్లలతో కలిసి జరుపుకున్నారు. పేదవిద్యార్థులకు, పుస్తకాలు అందించడంలోనూ, చదువుకునేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తుంటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చాక్లెట్లు పంచిపెట్టి, పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.

నేడు లోక్ అదాలత్

ప్రజాశక్తి- పలమనేరు: లోక్ అదాలత్ ద్వారానే కేసులు సత్వరపరిష్కారం అవుతుందని పలమనేరు సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జి శ్రీనివాసరావు, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి.రవి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన శనివారం జరిగే లోక్‌అదాలత్‌లో ఎన్నోఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన వారి న్యాయవాధులతో కలసి ఇరుపార్టీలు ఆవేశాలకు గురికాకుండా సమన్మయంతో రాజీమార్గాన్ని ఎన్నుకుని కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్‌ను బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్‌శాఖ అధికారులు విజయవంతం చేయడానికి తమ వంతు కషి చేయాలని జడ్జిలు కోరారు.

కమ్మనపల్లిలో రేణుకారెడ్డి పర్యటన

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి:

మండలం కమ్మనపల్లి పంచాయతీలో మాజీమంత్రి అమరనాథరెడ్డి సతీమణి రేణుకారెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని హరిజనవాడ, గోపాలపురం, జోగిండ్లు, ఎర్రకదిరేపల్లి, కమ్మనపల్లి, కీలతొరిడి, జాలరి పల్లిలో కొనసాగిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ నవరత్నాల పేరిట వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తోందన్నారు. చంద్రబాబు హయాంలో అభివద్ధిలో పరుగులు పెడుతున్న రాష్ట్రాన్ని జగన్ తన అనాలోచిత నిర్ణయాలతో అంధకార ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారన్నారు. 2024లో జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను బలపరచి చంద్రబాబును సీఎంగా చేసుకోవాల్సిన అవసరముందన్నారు.

అక్రమం మద్యం స్వాధీనం

ప్రజాశక్తి- పలమనేరు: కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమంగా వస్తున్న మద్యంపై ఉక్కుపాదం మోపాలని ఎస్ఈబి (స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో) డిప్యూటీ కమీషనర్ నాగ మద్దయ్య తెలిపారు. శుక్రవారం క్యాటిల్ ఫారం (జంగాలపల్లి) చెక్‌పోస్ట్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ గంగవరం మండలం కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉండడంతో అక్కడి నుంచి అక్రమమద్యం తరలించే అవకాశం ఎక్కువ ఉంటాయని, ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు. చెక్‌పోస్ట్ రికార్డులను పరిశీలించారు. తదుపరి పలమనేరు పట్టణంలో ఎస్ఈబి స్టేషన్‌ను సందర్శించి కేసుల విషయం అడిగి తెలుసుకొని అక్రమ మద్యం అరికట్టేందుకు తగు సూచనలు చేశారు. పలమనేరు మండలంలోని పలమనేరు నుంచి గుడియాతం వెళ్లే బస్సు మార్గంలోని పెంగరగుంట క్లాస్ వద్ద గంగవరం మండలం కుర్రప్పలికి చెందిన తలారి కిరణ్ కుమార్ (30), పలమనేరు మండలం టి.వడ్డూరుకు చెందిన వి.రెడ్డమ్మ (56) అక్రమంగా సుమారు 432 మద్యం ప్యాకెట్లను ఒక ద్విచక్ర వాహనంలో తరలిస్తుండగా వారి అరెస్టు చేసి వారి వద్ద నుంచి మద్యం ప్యాకెట్లతో పాటు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

సారా తయారీ, విక్రయాలు నిర్వహిస్తే

కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ

ప్రజాశక్తి- కార్వేటినగరం: అక్రమ సారా తయారీలు, అమ్మకాలు జరిపితే కఠినచర్యలు తప్పవని ఎస్ఐ దస్తగిరి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొటార్వేడు దళితవాడ సమీపంలో కార్డన్ చర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సారాఅమ్మకాలు, తయారీలకు పాల్పడిమ వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా భారీగా జరిమాన విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ క్రమంలో భాగంగా సారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించి సారా తయారీకి సిద్దం చేసి ఉంచిన 4 వందల లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి అమ్మకానికి సిద్ధం చేసి ఉంచిన 19 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎక్సైజ్ ఎస్ఐ జయశంకర్, పోలీస్ సిబ్బంది, ఎస్టీఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రేమ ఫలించలేదని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి- వికోట: ప్రేమించిన అమ్మాయికి మరొకరితో పెళ్లి జరుగుతోందన్న బాధతో మనస్థాపం చెందిన ఓ యువకుడు ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన సంఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికల కథనం వరకు వివరాలు ఇలా ఉన్నాయి. శివునికుప్పం గ్రామసచివాలయంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న భానుప్రకాష్ తాను ప్రేమించిన అమ్మాయికి మరొకరితో పెళ్లి జరుగుతోందన్న బాధతో నిద్రమాత్రలు తీసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని గమనించిన సహచరులు వీకోట ప్రభుత్వాసుపత్రికి అతన్ని తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం కుప్పం మెడికల్ కళాశాలకు తరలించారు.

టిడిపి మహిళా కార్యకర్త మృతికి సంతాపం

ప్రజాశక్తి - రామకుప్పం: మండల పరిధిలోని పెద్ద తాండా పంచాయతీ బండకొత్తూరు తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త ధనకోటి నాయక్ భార్య రత్నమ్మ శుక్రవారం అనారోగ్యంతో మతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మండల పార్టీ తరపున రత్నమ్మ మతికి ప్రగాఢసానుభూతి తెలుపుతూ రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. రత్నమ్మ భౌతిక కాయానికి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి, కుప్పం నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కామరాజు నాయక్, జిల్లా బీసీ సెల్ నేత మనోహర్, విశ్వనాథ్ ,మాజీ సర్పంచ్ జేయా, రాజారాం పూలమాలలు వేసి తమ సంతాపం తెలిపారు.

ఉలవ సాగుపై రైతులు ఆసక్తి చూపాలి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: రైతులు ఉలవ పంట సాగుపై ఆసక్తి చూపాలని కోగిలేరు సర్పంచ్ రమేష్ బాబు కోరారు. శుక్రవారం మండలంలోని కోగిలేరు సచివాలయం పరిధిలో గల రైతుభరోసా కేంద్రంలో రైతులకు సబ్సిడీ ధరలతో ఉలవలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సబ్సిడీ ధరలతో అన్ని రకాల విత్తనాలను, అలాగే ఎరువులను పంపిణీ చేస్తోందని ఈ అవకాశాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేరుశనగ పంటకు ప్రత్యామ్నాయంగా ఉలవలను సాగు చేసుకునేందుకు వీలుగా సబ్సిడీ ధరలతో ప్రభుత్వం రైతులకు ఉలవలు అందిస్తోందని ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 610 బ్యాగుల ఉలవలను రైతులకు పంపిణీ చేశారు. ఎంపిటీసీ పరందామ, పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్, నాయకులు శివశంకర్‌రెడ్డి, కష్ణప్ప, భాస్కర్, వాలంటీర్లు లోకేష్, వినోద్, పవన్, రైతులు పాల్గొన్నారు.